(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 213 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 15-05 - 2026 పేజీలు : 6 Digital Edition




## 21 ఏళ్లలోపు వారికి మద్యం విక్రయాలపై నిషేధం

చెన్నై, మే 14 :

తమిళనాట 21 ఏళ్లలోపు వారికి మద్యం విక్రయించరాదని ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 'తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్' (టాస్మాక్) సంస్థ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 21 ఏళ్ల లోపు వారికి మద్యం విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు చేపడతామని ఆ సంస్థ హెచ్చరించింది. మద్యం కొనుగోలుకు వచ్చే వారి వయసులో తేడా అనిపిస్తే వారి ఆధార్ కార్డు, లేదా డ్రైవింగ్ లైసెన్స్ పరిశీలించి మద్యం ఇవ్వాలని స్పష్టం చేసింది.

**ఆయన హయాంలోనే**

**93 పేపర్లు లీక్ అయ్యాయి**

**ఆందోళనలో**

**రెండు కోట్ల మంది విద్యార్థులు**

**కేంద్రం తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్**



# 'నీట్' రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్యూరే

హైదరాబాద్‌బ్యూరో:కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వైఫల్యం వల్లే నీట్ యూజీ 2026 పరీక్ష? రద్దు అయ్యిందని సీఎం ఏ రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఈ ఏకపక్ష రద్దు నిర్ణయం యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. -2లో



## జులై 31న కోర్టుకు రండి

ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన పార్ముల ఈ కార్ రేస్ కేసును ఏసీబీ అధికారులు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే జులై 31తేదీన తమ ఎదుట హాజరుకావాలనీ ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు ఐదుగురు నిందితులకు గురువారం నోటీసులు జారీ చేసింది.



## కేరళ సీఎంగా సతీశన్

న్యూఢిల్లీ, తిరువనంతపురం, మే 14: కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత.. 10 రోజుల సుదీర్ఘ ఉత్కంఠకు తెరదించుతూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.డి. సతీశన్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. సీఎం పదవి కోసం కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల నుంచి గట్టి పోటీ ఎదురైనప్పటికీ వారిద్దరినీ కాదని సతీశన్ వైపు మొగ్గు చూపింది. ప్రజల్లో బలం ఉన్న నేత కావడం, మిత్రపక్షాలైన ఐయూఎంఎల్, కేరళ కాంగ్రెస్ వంటి పార్టీల నుంచి కూడా ఆయనకే మద్దతు లభించింది. 45శాతం ముస్లిం ఓటర్లు ఉన్న వయనాడ్‌లో.. అక్కడ ఎంపీగా ఉన్న ప్రియాంకాగాంధీకి క్షేత్రస్థాయిలో ఐయూఎంఎల్ మద్దతు అత్యంత కీలకం. -2లో



# బ్రిక్స్‌కు సంకట స్థితి!

**కూటమి ఐక్యతకు ఇరాన్ సంక్షోభం భారీ పరీక్ష**

**అమెరికా-ఇజ్రాయిల్ చర్యలను ఖండించే సంయుక్త ప్రకటన కోరుతున్న టెహ్రాన్**

**ఇరాన్‌కు భిన్నంగా యూఏఈ వంటి దేశాల ప్రయోజనాలు**

**న్యూఢిల్లీ సమావేశంలో సభ్య దేశాల విభిన్న వ్యూహాత్మక ప్రయోజనాలు బహిర్గతం**

**ఏకాభిప్రాయం కష్టమేనంటున్న అంతర్జాతీయ నిపుణులు**

**అధ్యక్ష? బాధ్యతలు నిర్వహిస్తున్న భారత్‌కు పెద్ద సవాల్**

న్యూఢిల్లీ : ఇరాన్ సంక్ష?ోభం బ్రిక్స్ ఐక్యతకు ఒక భారీ పరీక్ష?గా నిలుస్తోంది. ఇరాన్‌పై కొనసాగుతున్న అమెరికా, ఇజ్రాయిల్ దుశ్చర్యల నేపథ్యంలో బ్రిక్స్ కూటమి ఇప్పటివరకు తప్పించుకుంటూ వచ్చిన కీలక రాజకీయ పరీక్షను ప్రస్తుతం ఎదుర్కొంటోంది. -2లో



## భగీరథ్ మధ్యంతర బెయిల్‌పై నేడు హైకోర్టు నిర్ణయం

**-వాడివేడిగా సాగిన వాదనలు..**

**నేడు బాధితురాలి తరఫున వాదనలు**

హైదరాబాద్:

పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజరు కుమారుడు బండి సాయి భగీరథ్ దాఖలు చేసిన మధ్యంతర ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు శుక్రవారం తీర్పు ఇవ్వ నుంది.

## ఇక ఫస్టియర్ లోనూ ప్రాక్టికల్స్... తెలంగాణ ఇంటర్ లో కీలక మార్పులు!

విద్యార్థుల్లో ప్రాక్టికల్స్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా మార్పులు

2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త విధానం అమలు

ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్

ఇంటర్ విద్యా విధానంలో కీలక మార్పులు చేపట్టేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి సిద్ధమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఫస్టియర్ నుంచి ప్రాక్టికల్స్, ఫైనల్ పరీక్షకు మార్కుల తగ్గింపు వంటి వివిధ మార్పులు చోటుచేసుకోనున్నాయి. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా మార్పులు చేసింది.





స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలన్న కవిత

స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన ఎండీపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

సంస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎక్స్ అఫీషియో

ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి

స్కెచ్ వేశాడని ఆరోపణ



## మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి

మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. -2లో

## జులై 31న కోర్టుకు రండి

ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన పార్ములా ఈ కార్ రేస్ కేసును ఏసీబీ అధికారులు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే జులై 31తేదీన తమ ఎదుట హాజరుకావాలనీ ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు ఐదుగురు నిందితులకు గురువారం నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న వారిలో ఈ కేసులో ప్రధాన నిందితుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్ఎండీఏ మాజీ ప్రత్యేక కార్యదర్శి, ప్రస్తుత మున్సిపల్ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ సీఈఓ బీఎల్ఎన్‌రెడ్డి, క్రీడల ప్రత్యేక సలహాదారు కిరణ్ మల్లేశ్వర్‌రా వుతో పాటు ఎఫ్ఈఓ సంస్థలు ఉన్నాయి. 2023లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్ములా ఈ కార్‌రేసు నిర్వహణకోసం హెచ్ఎండీఏ రూ. 56కోట్లను లండన్‌లోని ఎఫ్ఈఓ సంస్థకు పంపించి ఫెమా చట్టాన్ని ఉల్లంఘించిందని ఏసీబీ అధికారులు కేసును నమోదు చేసిన విషయం తెలిసిందే. ఆర్‌బీఐ నిబంధనలను ఉల్లంఘించి అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మౌఖిక ఆదేశాల మేరకు హెచ్ఎండీఎలో ఉన్న ప్రత్యేక కార్యదర్శి అరవింద్‌కుమార్, సీఈఓ బీఎల్ఎన్ రెడ్డిలు అంత పెద్ద మొత్తంలో డబ్బులను ఎఫ్ఈఓకు పంపించారనీ ఏసీబీ కోర్టులో వేసిన చార్జిషీట్‌లో ఆరోపించింది. ఈ మేరకు కోర్టులో చార్జిషీట్ వేయటమేగాక, కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌లను ప్రాసిక్యూట్ చేయటానికి ఇటు గవర్నర్, అటు కేంద్ర మంత్రిత్వ శాఖ నుంచి కూడా ఏసీబీ అనుమతి తీసుకుంది. గత కొంత కాలంగా స్తబ్దంగా ఉన్న ఈ కేసు విచారణను చేపట్టిన ఏసీబీ ప్రత్యేక కోర్టు చార్జిషీట్‌ను పొందుపర్చిన నిందితులను విచారించటానికి కూడా సన్నద్ధమైంది. ఈ మేరకు పై ఐదుగురిని కోర్టులో జూలై 31న హాజరుకావాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది.

## మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి

### స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలన్న కవిత

### స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన ఎండీపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

### సంస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశాడని ఆరోపణ

మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునివ్వాల్సిన స్త్రీనిధి సంస్థ అక్రమార్కులకు అడ్డంగా మారిందని ఆరోపించారు.సంస్థను తన గుప్పెట్లో పెట్టుకుని అనేక అక్రమాలకు కారకుడైన ఎండీ, ఇప్పుడు దొడ్డిదారిన సంస్థకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ నెల 16వ తేదీన స్త్రీనిధి ఉద్యోగుల సమావేశంలో ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పోస్టును తీసుకోవడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని పేర్కొన్నారు.

సదరు ఎండీ పదవీకాలం ఈ నెల 23వ తేదీతో ముగియనుందని, దీంతో ఆయన సంస్థను ఎలాగైనా తన అధీనంలోనే ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను దొడ్డిదారిలో కీలక పోస్టుల కొనసాగించేందుకు ఎంతకైనా దిగజారుతోందని విమర్శించారు.తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రి సీతక్క స్పందించాలని కోరారు. స్త్రీ నిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్ర నిధిలో నియామకాలు పారదర్శకంగా జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

## 'నీట్' రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్యూరే

హైదరాబాద్‌బ్యూరో:

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వైఫల్యం వల్లే నీట్ యూజీ 2026 పరీక్ష? రద్దు అయ్యిందని సీఎం ఏ రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఈ ఏకపక్ష రద్దు నిర్ణయం యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు చేశారు. గడచిని పదేండ్లలో ప్రధాని మోడీ హయాంలో 93 పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆక్ష?పించారు. నీట్ పరీక్ష? రద్దు నిర్ణయం దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందనీ, ఇది కూడా పెద్ద నోట్ల రద్దు వంటిదేనని విమర్శించారు. పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు వ్యవస్థీకృతం కావడం దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెడుతున్నాయని పేర్కొన్నారు.

ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమ పిల్లలను నీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారనీ, వారి ఆశలన్నీ గల్లంతవడం బాధాకరమన్నారు. 2019 నుంచి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్? అయ్యాయని గుర్తుచేశారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన "ది పేపర్ లీక్ డెకేడ్" శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షల్లో 93 పేపర్ లీక్ ఘటనలు జరిగాయన్నారు.

2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజి రద్దు అయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్ రద్దు నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని భరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

# భగీరథ్ మధ్యంతర బెయిల్‌పై నేడు హైకోర్టు నిర్ణయం

హైదరాబాద్:

ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వచ్చే వారానికి వాయిదా వేసిన కోర్టు, ప్రస్తుతం అరెస్టు నుంచి తాత్కాలిక రక్షణ కల్పించాలనే అభ్యర్థనపైనే విచారణ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. దీనిపైనే ఇరుపక్షాల వాదనలు పూర్తి చేసి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ మాధవీదేవి గురువారం ప్రకటించారు. పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో నమోదైన పోక్సో కేసులో అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాలని కోరుతూ భగీరథ్ వేసిన పిటిషన్ తరఫు సీని యర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు పూర్తి చేశారు. పిటిషనర్‌పై కేసును రద్దు చేయాలని తాము కోరడం లేదని, దర్యాప్తునకు పూర్తి సహ కారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, అరెస్టు చేయకుండా పిటిషనర్‌కు రక్షణ కల్పిం చాలని మాత్రమే కోరుతున్నామని చెప్పారు. ఎఫ్ఐఆర్‌లో తొలుత నమోదు చేసిన సెక్షన్లు ఏడేళ్లలోపు శిక్షకు సంబంధించినవేనని, అనం తరం కొత్త సెక్షన్లు చేర్చి కేసును తీవ్రతరం చేశారని ఆరోపించారు.సుప్రీంకోర్టు ఇచ్చిన అర్నేష్ కుమార్ తీర్పు ప్రకారం ఏడేళ్లలోపు శిక్ష ఉన్న కేసుల్లో అరెస్టు చేయరాదని గుర్తుచేశారు. బాధితురాలి వయసుపై కూడా అనేక సందేహా లు ఉన్నాయన్నారు. ఒక బెర్త్ డాక్యుమెంట్‌లో 2008గా, మరో పత్రంలో 2010గా నమోదు ఉందన్నారు. అలాగే 2021లో నిర్మల్‌లో నమో దైన డ్రైవింగ్ కేసులో బాధితురాలి వయసు 15 ఏళ్లుగా నమోదు చేశారని, దీని ప్రకారం ఆమె వయసు 19--20 ఏళ్లు మధ్య ఉంటుంద న్నారు. ఆమె మేజర్ అయ్యే అవకాశాలున్నా యని పేర్కొన్నారు. ఒకవేళ ఆమె మైనర్ అయినప్పటికీ, సంఘటన జరిగినట్లు చెబుతున్న తేదీ నుంచి నాలుగు నెలల తర్వాత మాత్రమే ఫిర్యాదు చేయడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదులో భగీరథ్, బాధితురాలు రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు ప్రస్తావించారని చెప్పారు. గత ఏడాది జూన్‌లో పరిచయం ప్రారంభమై, డిసెంబర్ చివరిలో విభేదాలు వచ్చినట్లు ఫిర్యాదులో ఉందన్నారు. అయితే జనవరి 1న సంఘటన జరిగిందని చెబుతూ మే 8 వరకు ఫిర్యాదు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందని వాదించారు. కేసు తీవ్రతను తగ్గించి చూపడం లేదనీ, కానీ నిందితుడి హక్కులను కూడా కోర్టు రక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. కేసు మెరిట్స్‌లోకి వెళ్ల కుండా, అరెస్టు నుంచి మాత్రమే రక్షణ కోరుతున్నామని స్పష్టం చేశారు.దర్యాప్తుకు హాజరైన వెంటనే పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశ ముందని, అందువల్ల మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అభ్యర్థించారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి, తొలుత నమోదు చేసిన సెక్షన్లలో తర్వాత మార్పులు ఎందుకు చేశారో పోలీసులను ప్రశ్నిం చారు. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావు స్పందిస్తూ, బాధితురాలి 161 స్టేట్‌మెంట్ నమోదు చేసిన తర్వాతే కొత్త సెక్షన్లు చేర్చామని తెలిపారు. ఈ నెల 8న రాత్రి బాధితురాలి తల్లి ఫిర్యాదు ఇవ్వగా, మరుసటి రోజు బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసిన అనంతరం కేసులో అభియోగాల్లో మార్పులు చేసినట్లు కోర్టుకు వివ రించారు. బాధితురాలి తల్లి తరఫున సీనియర్ న్యాయవాది పప్పు నాగేశ్వర్‌రావు వాదిస్తూ, పోక్సో కేసుల్లో నిందితులకు రక్షణ కల్పించడా నికి అవకాశం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొ ంటున్న నిందితుడు అరెస్టు కావాల్సిందేనని తెలి పారు. కేంద్ర మంత్రి కుమారుడు కావడం వల్లే ఇప్పటివరకు అరెస్టు కాలేదని ఆరోపించారు. పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లినప్పటికీ వెంటనే స్వీకరించ లేదని, అదే సమయంలో పిటిషనర్ కరీం నగర్ పోలీస్ స్టేషన్‌లో బాధితురాలిపై ఫిర్యాదు చేశా రని కోర్టుకు తెలిపారు. బాధితురాలు 2008లో పుట్టినా, 2010లో పుట్టినా మైనరేనని పేర్కొ ంటూ, పిటిషనర్ పరారీలో ఉన్నందున అత్య వసరంగా మధ్యంతర బెయిల్‌పై విచారణ చేపట్టాల్సిన అవసరం లేదన్నారు. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలని, విచారణను వాయిదా వేయాలని కోరారు.ఇరుపక్షాలపై అసహనం

విచారణ సందర్భంగా ఇరువర్గాల న్యాయ వాదుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. బాధితురాలి తరఫు న్యాయవాది "నేరస్తుడు", "జైలుకు వెళ్లాల్సిందే" అని వ్యాఖ్యానించడంపై పిటిషనర్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆరోపణలు నిరూపితం కాకముందే నేరస్తుడిగా పేర్కొనడం చట్ట విరుద్ధమని అన్నారు. ఇప్పటికే కేంద్ర మంత్రి, పిటిషనర్ ఫొటోలతో పోస్టర్లు వెలిశాయని, విచారణ పూర్తికాకముందే నేరస్తుడిగా ముద్ర వేయడం సరికాదన్నారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుని, ఇరుపక్షాలు సంయమనం పాటించాలని సూచించారు. వ్యక్తిగత ఆరోపణలు కొనసాగితే కేసును మరో న్యాయమూర్తికి బదిలీ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. న్యాయవాదులు తమ కక్షిదారు ల తరఫున మాత్రమే వాదనలు వినిపించాలని, వ్యక్తిగత స్థాయికి తీసుకెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా బాధితురాలి వయసుకు సంబం ధించిన పూర్తి వివరాలను సమర్పించాలని పోలీసులను ఆదేశించారు. 2021లో నమోదైన డ్రైవింగ్ కేసులో బాధితురాలి వయసు 15 ఏళ్లుగా నమోదు చేశారా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే బాధితురాలి జనన తేదీపై కూడా పూర్తి వివరాలు సమర్పిం చాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను శుక్ర వారానికి వాయిదా వేశారు.

## బ్రిక్స్‌కు సంకట స్థితి!

ఐక్యతకు ఒక భారీ పరీక్ష?గా నిలుస్తోంది. ఇరాన్‌పై కొనసాగుతున్న అమెరికా, ఇజ్రాయిల్ దుశ్చర్యల నేపథ్యంలో బ్రిక్స్ కూటమి ఇప్పటివరకు తప్పించుకుంటూ వచ్చిన కీలక రాజకీయ పరీక్షను ప్రస్తుతం ఎదుర్కొంటోంది. ఆర్థిక సహకార వేదికగా ప్రారంభమైన ఈ కూటమి ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయ సంక్షోభాలపై ఏకాభిప్రాయంతో స్పందించగలదా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం ఈ అంతర్గత విభేదాలను బహిర్గతం చేసిందని విశ్లేషకులు చెప్తున్నారు. ఇరాన్-అమెరికా-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల ప్రభావం సమావేశంపై స్పష్టంగా కనిపిస్తోంది. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా వంటి పాత సభ్యులతో పాటు ఇరాన్, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వంటి కొత్త సభ్య దేశాలు కూడా చర్చల్లో పాల్గొంటున్నాయి. అధికారికంగా 'గ్లోబల్ సౌత్' ఆర్థిక సహకారమే ప్రధాన అంశమని ప్రకటించినప్పటికీ, వాస్తవానికి ఇరాన్ సంక్షోభమే చర్చల కేంద్రబిందువైందని అంతర్జాతీయ నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు.

అమెరికా-ఇజ్రాయిల్ చర్యల ఖండనపై ?ఏకగ్రీవ ప్రకటన కోరుతోన్న ఇరాన్

ఈ సమావేశానికి వచ్చిన ఇరాన్ ప్రధాన లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. గల్ఫ్ ఘర్షణలో అమెరికా, ఇజ్రాయెల్ చర్యలను ఖండిస్తూ బ్రిక్స్ నుంచి ఏకగ్రీవ ప్రకటన వెలువడాలని టెహ్రాన్ కోరుతోంది. పాశ్చాత్య ఆధిపత్యానికి ప్రత్యామ్నాయ శక్తిగా బ్రిక్స్‌ను చూపించాలని ఇరాన్ ప్రయత్నిస్తోంది. అంతర్జాతీయ వేదికల్లో తన ఒంటరితనాన్ని తగ్గించుకోవడమే కాకుండా, ప్రపంచ రాజకీయాల్లో శక్తి సమీకరణాలు మారుతు న్నాయనే సందేశాన్ని ఇవ్వాలనుకుంటోంది. అయితే ఇరాన్ ఆశలు బ్రిక్స్ అంతర్గత వాస్తవాలకు భిన్నంగా ఉన్నాయి. ఎందుకంటే ప్రస్తుతం ఈ కూటమి ఒకే విధమైన వ్యూహాత్మక ప్రయోజనాలు కలిగిన దేశాల సమూహం కాదని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. పరస్పర విభిన్న రాజకీయ, భద్రతా, ఆర్థిక ప్రయోజనాలు కలిగిన దేశాల కలయికగా బ్రిక్స్ మారిందని చెప్తున్నారు.కూటమిలో కీలకంగా మారిన యూఏఈ-ఇరాన్ సంబంధాలు

బ్రిక్స్‌లో కొనసాగుతున్న సంకటస్థితి, విభేదాలకు స్పష్టమైన ఉదాహరణ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), ఇరాన్ మధ్య సంబంధాలు. ఇరాన్... బ్రిక్స్ నుంచి బలమైన అమెరికా-ఇజ్రాయెల్ వ్యతిరేక ప్రకటన కోరుతుండగా, యూఏఈ మాత్రం గల్ఫ్ ప్రాంతంలో పూర్తిగా భిన్న వ్యూహాత్మక స్థితిలో ఉంది. ఒకే కూటమిలో భిన్న ప్రయోజనాలు కలిగిన ఈ రెండు దేశాలు ఉండటం బ్రిక్స్ ఎదుర్కొంటున్న రాజకీయ సమన్వయ పరిమితులను బయటపెడుతోందని విశ్లేషకులు వివరిస్తున్నారు.భారత్‌కు పెద్ద సవాల్

ఈ పరిస్థితుల్లో అందరికీ ఆమోదయోగ్యమైన సంయుక్త ప్రకటన తయారు చేయడం భారత్‌కు పెద్ద సవాలుగా మారింది. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న భారత్.. కూటమిలో ఐక్యతను ప్రదర్శించాలనుకుంటూనే, ఇరాన్, గల్ఫ్ దేశాలు, పాశ్చాత్య శక్తులతో తన వ్యూహాత్మక సంబంధాలను కూడా కాపాడుకోవాల్సిన పరిస్థితిలో ఉంది. తుది ప్రకటన కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నప్పటికీ, అందరికీ ఆమోద యోగ్యమైన 'తటస్థ భాష' రూపొందించడం కష్టమని భారత అధికారులు అంతర్గతంగా అంగీకరిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం భారత్ అత్యంత సున్నితమైన సమతుల్య రాజకీయాన్ని అనుసరిస్తోందని విశ్లేషకులు వివరిస్తున్నారు. అదే సమయంలో బ్రిక్స్‌లో నాయకత్వాన్ని ప్రదర్శిస్తూ... కూటమి బహిరంగంగా చీలిపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా భారత్‌పైనే ఉందని వారు అంటున్నారు.

పాశ్చాత్య దేశాలకు సందేశం ?పంపాలని భావిస్తున్న రష్యా

రష్యా మాత్రం ఈ సమావేశాన్ని వేరే కోణంలో చూస్తోంది. పాశ్చాత్య దేశాల ఆంక్షల తరువాత మాస్కో బ్రిక్స్‌ను బహుళ ధృవ ప్రపంచ వ్యవస్థకు కీలక వేదికగా ప్రోత్సహిస్తోంది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ స్వయంగా హాజరుకావడం ద్వారా, పాశ్చాత్య దేశాలు రష్యాను అంతర్జాతీయంగా ఒంటరిచేయాలన్న ప్రయత్నాలు విఫలమయ్యాయని చూపించాలని మాస్కో భావిస్తోందని అంతర్జాతీయ విశ్లేషకులు చెప్తున్నారు.

సమతుల్యతను పాటిస్తున్న చైనా

చైనా పాత్ర కూడా ప్రత్యేకంగా చర్చకు వచ్చింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సమావేశానికి హాజరు కాలేదు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బీజింగ్ పర్యటన కారణంగా షెడ్యూల్ సమస్యలు ఏర్పడటంతో ఆయన రాలేకపోయారు.ఇందులో చైనా రాయబారి మాత్రమే పాల్గొన్నారు. ఈ పరిణామం కీలక చర్చల సమయంలో బీజింగ్ ప్రత్యక్ష ప్రభావాన్ని కాస్త తగ్గించిందని విశ్లేషకులు చెప్తున్నారు. చైనా ఒకవైపు ఇరాన్‌తో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూనే, మరోవైపు గల్ఫ్ అరబ్ దేశాలతో ఆర్థిక సంబంధాలను కూడా సమతుల్యం చేస్తోందని వివరిస్తున్నారు.

బ్రిక్స్ విస్తరణతో పెరిగిన సమస్యలు!

బ్రిక్స్ విస్తరణతో సమస్యలు మరింత పెరిగాయని విశ్లేషకులు చెప్తున్నారు. కొత్త సభ్య దేశాల చేరికతో కూటమి ప్రపంచవ్యాప్త ప్రాధాన్యం పెరిగినా, అంతర్గత విభేదాలు కూడా విస్తరించాయని అంటున్నారు. ఆర్థిక వేదికగా ప్రారంభమైన ఈ కూటమి ఇప్పుడు భౌగోళిక రాజకీయ వేదికగా మారాలని ప్రయత్నిస్తుండగా, ఇరాన్ సంక్షోభం ఆ మార్పు ఎంత క్లిష్టమో చూపిస్తోందని చెప్తున్నారు. గల్ఫ్ ఉద్రిక్తతలు ఇంధన మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. భారత్, ఈజిప్ట్, ఇండోనేషియా వంటి దేశాలకు పెరుగుతున్న చమురు ధరలు ద్రవ్యోల్బణం, ఆర్థిక ఒత్తిడికి దారితీస్తున్నాయి. కొన్ని సభ్య దేశాలు ఇప్పటికే సబ్సిడీలు, వ్యూహాత్మక నిల్వల వినియోగం, ధర నియంత్రణ చర్యలు చేపట్టినా, ఇవి తాత్కాలిక పరిష్కారాలేనని నిపుణులు అంటున్నారు.

న్యూఢిల్లీ సమావేశంతో ?కీలక విషయం బహిర్గతం

ఇక న్యూఢిల్లీ సమావేశం చివరికి ఒక సంయుక్త ప్రకటన వెలువడే అవకాశం ఉన్నప్పటికీ... అది బలహీనమైన, జాగ్రత్తగా రూపొందించిన భాషతో ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే ఈ సమావేశం ఇప్పటికే ఒక పెద్ద వాస్తవాన్ని బయటపెట్టిందని చెప్తున్నారు. ఇక బ్రిక్స్ కేవలం పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలకు ప్రత్యామ్నాయ వేదిక మాత్రమే కాదనీ, పరస్పర విభిన్న ప్రయోజనాలున్న దేశాలు నిజమైన అంతర్జాతీయ సంక్షోభాల నడుమ రాజకీయ సమన్వయం సాధించగలవా అన్న పరీక్షను ఎదుర్కొంటున్న కూటమిగా మారిందని అంతర్జా తీయ విశ్లేషకులు, నిపుణులు అంటున్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.



చింతకాని మే 14 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

చింతకాని మండలంలోని నాగులవంచ గ్రామంలోని కొండా పాపారావు - మంగమ్మ దంపతులు కుమారుడు చింతకాని మండల బిజెపి అధ్యక్షుడు కొండా గోపి - శైలజ వివాహం అంగరంవైభవంగా వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్ లోని వివాహం ఘనంగా జరిపించారు. ఈ వివాహానికి తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు మరియు ఆర్టిఐ ప్రతినిధి ముకేశ్ హాజరై "నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపి "మీ జీవితం సుఖ సంతోషాలతో నిండిపోవాలని ఆశీర్వదించారు.

## కొత్తపేట పంచాయతీలో అంతర్గత మట్టి రోడ్ల పనులు ప్రారంభం.



**-సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్.**

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 14.

గ్రామాభివృద్ధి ద్యేయంగా కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఎన్నికైన దగ్గర నుండి గ్రామ సంక్షేమం కోసం పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం 1,2,8,10,వార్డులలో నడవడానికి వీలు లేకుండా ఉన్న గ్రామ అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం మట్టి రోడ్డు పనులను సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాడి వీరభద్రరావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి,వార్డు సభ్యులు బొమ్మకంటి రాంబాబు,శ్రీను,సాల్కు, గ్రామ పెద్దలు పెంద్యాల శ్రీనివాసరావు,బుర్ర దుర్గారావు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వివో ఏ ల వినూత్న నిరసన



### -అంబేద్కర్ విగ్రహానికి ముందస్తు సమ్మె నోటీసు అందజేసిన వివోఏ ల జేఏసీ వివో ఏ జేఏసీ మండల జిల్లా అధ్యక్షురాలు సుశీల

తిరుమలాయపాలెం మే 14 ( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్

గత గ్రామాలలో గ్రామాలలో నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ ఎంతో ప్రాయాసపడి భారాన్ని కుటుంబ భారాన్ని మోస్తూ తక్కువ జీతాలతో ఎక్కువ ఫలితాన్ని ప్రభుత్వానికి అందిస్తున్న మమ్ములను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని కనీస ఉద్యోగస్తులుగా కూడా గుర్తింపు ఇవ్వడం లేదని వివోఏల జేఏసీ ఆధ్వర్యంలో పిఓఏ లు వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి ముందస్తు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వివో ఎలా జేఏసీ అధ్యక్షురాలు సుశీల మాట్లాడుతూ ఈ నెల 6వ తారీకు నుంచి 18వ తారీకు వరకు తమ అమూల్యమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. 18వ తారీకు లోపు సమస్యలు పరిష్కరించని పక్షంలో 18వ తారీకు నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. వివోఏలకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పెండింగ్ బకాయిల చెల్లింపు, పని భారం తగ్గింపు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల మండల కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా పోలిశెట్టి అరుణ నూకల వసంత సామినేని కరుణ మేకల కృష్ణవేణి మెట్టు స్వరూప రాణి గోపోజి ఉపేంద్ర పద్మ రాములమ్మ గుగ్గిళ్ళ విజయ నాగమణి కళ్యాణి సువర్ణ నీరుడు లలిత జయ పద్మ మండలం లోని వివోఏలు, , జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వివో ఏ ల వినూత్న నిరసన

అంబేద్కర్ విగ్రహానికి ముందస్తు సమ్మె నోటీసు అందజేసిన వివోఏ ల జేఏసీ వివో ఏ జేఏసీ మండల జిల్లా అధ్యక్షురాలు సుశీల

తిరుమలాయపాలెం మే 14

( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్



గత గ్రామాలలో గ్రామాలలో నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ ఎంతో ప్రాయాసపడి భారాన్ని కుటుంబ భారాన్ని మోస్తూ తక్కువ జీతాలతో ఎక్కువ ఫలితాన్ని ప్రభుత్వానికి అందిస్తున్న మమ్ములను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని కనీస ఉద్యోగస్తులుగా కూడా గుర్తింపు ఇవ్వడం లేదని వివోఏల జేఏసీ ఆధ్వర్యంలో పిఓఏ లు వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి ముందస్తు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వివో ఎలా జేఏసీ అధ్యక్షురాలు సుశీల మాట్లాడుతూ ఈ నెల 6వ తారీకు నుంచి 18వ తారీకు వరకు తమ అమూల్యమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. 18వ తారీకు లోపు సమస్యలు పరిష్కరించని పక్షంలో 18వ తారీకు నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. వివోఏలకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పెండింగ్ బకాయిల చెల్లింపు, పని భారం తగ్గింపు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల మండల కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా పోలిశెట్టి అరుణ నూకల వసంత సామినేని కరుణ మేకల కృష్ణవేణి మెట్టు స్వరూప రాణి గోపోజి ఉపేంద్ర పద్మ రాములమ్మ గుగ్గిళ్ళ విజయ నాగమణి కళ్యాణి సువర్ణ నీరుడు లలిత జయ పద్మ మండలం లోని వివోఏలు, , జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కేత బోయిన నరేష్ -సౌజన్య దంపతులు కుమార్తె ఓణీల వేడుక.

చింతకాని మే 14 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

చింతకాని మండల పరిధిలో జగన్నాధపురం గ్రామానికి చెందిన కేత బోయిన నరేష్ -సౌజన్య దంపతులు కుమార్తెలు ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన,వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ పెద్దలు మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. వార్డ్ మెంబర్ తోటకూరి హరీష్. గ్రామ పెద్దలు తోటకూరి నాగేశ్వరరావు. తోటకూరి సైదేశ్వ రావు. తాళ్లూరి రమేష్. తన్నీరు పుల్లయ్య. తాళ్లూరి శ్రీను. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టెల కృష్ణ. మైనార్టీ సెల్ అధ్యక్షుడుఎస్ కే సైదా. చిర్ర నాగేశ్వరరావు. పొదిల్లా సతీష్. తదితరులు పాల్గొన్నారు.



# పాలేరులో మంత్రి పొంగులేట ి నిర్వహించిన ప్రజాదర్బార్ కు విశేష స్పందన

### మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వేలకోట్లతో పాలేరులో అభివృద్ధి పనులు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్

తిరుమలాయపాలెం మే 14

( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్

పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందించేందుకు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ అన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా సమస్యల ద్యేయంగా ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో పాలేరు నియోజకవర్గంలోని 4 మండలాలలో ఒక్కొక్క మండలంలో మూడు సెక్టార్లుగా విభజించి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర జిల్లా మండల స్థాయి అధికారులను ఒకే వేదికపై ప్రజల వద్దకు పాలన అనే విధంగా సమస్యలను తెలుసుకొని వారి పరిష్కరించేందుకు ఎనలేని కృషి చేశారని ఆయన అన్నారు. ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారని ఆయన తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో ఇప్పటివరకు మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు 810 మంజూరు కాగా దాదాపు నిర్మాణం పూర్తిచేసుకుని ఇప్పటికీ 26 కోట్ల పైగా లబ్ధిదారుల ఖాతాలో ఇందిరమ్మ బిల్లులు నగదు జమ అయ్యాయని ఆయన తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి నిలిచిపోయిన ఇందిరమ్మ ఇండ్లను సైతం పూర్తి చేసేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపారు. మండల వ్యాప్తంగా 21 వేల మంది రైతులకు 17 కోట్ల రైతు భరోసా నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు లక్షల లోపు ఉన్న రుణాన్ని రుణమాఫీ చేసి రైతులకు భరోసాని కల్పించిన విషయం తెలిసిందే ప్రభుత్వం రైతులు యాంత్రికరణ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు సబ్సిడీలో వ్యవసాయ యాంత్రికరణ యంత్రాలను అందిస్తుందని వివరించారు. రానున్న రోజుల్లో పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు అంతర్ జిల్లాల బీటీ రోడ్లు నూతన గ్రామపంచాయతీ బిల్డింగులు అంగన్వాడి బిల్డింగులు సైడ్ కాలువల నిర్మాణం తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ ను 30 పడకల నుండి 100 పడకల ఆసుపత్రి అభివృద్ధి చేయుట సుబ్లేడ్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే కేవలం పాలేరు నియోజకవర్గం లోనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వేలకోట్ల రూపాయలు ఖర్చుతో అభివృద్ధి పనులు చేస్తున్నారని వివరించారు. ఇప్పటికే రైతులకు ఇబ్బంది లేకుండా భక్త రామదాసు నీటిని మందు ఏసవిలో సైతం వదిలి చెరువులు నింపారని అతి త్వరలో సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే పాలేరు నియోజకవర్గం మరో కోనసీమగా రూపుదిద్దుకుంటుందని ఆయన వివరించారు.

# అడ్డగోలు చార్జీలతో ఆటో డ్రైవర్ల దౌర్జన్యం

### -చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, గ్రామాల ప్రజల ఆవేదన

తిరుమలాయపాలెం, మే 14 ( ప్రజా వేదిక ) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్

మండల పరిధిలో ఆటో డ్రైవర్లు ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుబ్లేడు నుండి (సుబ్లేడు) ఎక్స్ రోడ్డు వరకు కేవలం మూడు కిలోమీటర్ల దూరానికి ఒక్కరికి రూ.30 చొప్పున వసూలు చేస్తూ ప్రతిరోజూ ఆటో ఓనర్లు, డ్రైవర్లు ప్రయాణికులతో గొడవలకు దిగుతున్నారని ఆరోపిస్తున్నారు. రహదారులపై అంతరాయాలు కలిగించే విధంగా ఆటోలను నిలిపివేస్తూ ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చాలా ఆటోలకు సరైన పత్రాలు, ఇన్సూరెన్స్ లేకపోవడంతో పాటు కొందరు డ్రైవర్లకు లైసెన్సులు కూడా లేవని స్థానికులు చెబుతున్నారు. డ్రైవర్ గుర్తింపు కార్డులు లేకుండా, యూనిఫామ్ ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రయాణికులతో వాగ్వాదాలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగితే ఇన్సూరెన్స్ లేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

ఆర్టీఏ అధికారులు, పోలీస్ శాఖ వెంటనే స్పందించి గ్రామాల్లో



అడ్డాల వద్ద నిలిచి ఉన్న ఆటోలను తనిఖీ చేసి పత్రాలు లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ చార్జీలు, డ్రైవర్ల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

## నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం.



చింతకాని మే 14 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలనలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక ఉవిద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో నాగులవంచ గ్రామానికి చెందిన శిలివేరు నాగదేవత వీరబాబు నిర్మించుకున్న ఇంటిని ఈరోజు గృహప్రవేశం చేశారు ఈ కార్యక్రమానికి నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు నాగులవంచ మాజీ సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంభం వీరభద్రం హాజరై ,ఇంటిలోకి ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రభుత్వంలోని ప్రతి పేదవారు సొంత ఇంటిని నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు , ఆలిస్యం బసవయ్య,దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగపతి రావు,సిరిసాని రమణ ప్రసాద్ ( బాబు), ముత్తినేని ప్రియాంక గ్రామ పెద్దలు, జొన్నలగడ్డ సుధాకర్,ఏసు గోపయ్య, సిలివేరు వీరబాబు,కాకర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రమను దోచుకుంటే ఊరుకోం - చింతకాని ఎస్ఐ కు ఫిర్యాదు.



చింతకాని మే 14 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

మక్క రైతుల అమాయకత్వాన్ని, అవసరతను ఆసరాగా చేసుకుని, మక్క పంటను మార్కెట్‌కు తరలించే లారీలకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, లారీ కాంట్రాక్టర్ భద్రం రైతుల దగ్గర ఒక్కో టిక్కీకి ?50 నుండి ?100 వరకు అక్రమంగా వసూలు చేస్తునటువంటి సందర్భంలో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూశానా మేరకు, రైతులను ఇబ్బంది పెడుతున్న సదరు కాంట్రాక్టర్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

ఈ దోపిడీని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఈరోజు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో చింతకాని ఎస్ఐ ఫిర్యాదు చేయడం జరిగింది. రైతు పండించిన ప్రతి గింజకూ సరైన ధర దక్కాలి, రవాణాలో ఇలాంటి దళారీ వ్యవస్థను, అక్రమ వసూళ్లను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. రైతు శ్రేయస్సే ధ్యేయంగా మా పోరాటం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో చింతకాని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు,మాజీ ఎంపీపీ రత్నాకర్, మాజీ వైస్ ఎంపీపీ హనుమంతరావు ,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు, నాయకులు గడ్డం శ్రీను, సర్పంచ్ పరిశుద్ధరావు,నాయకులు నన్నక గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగారంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట..




బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 14.

బయ్యారం మండలం సింగారం పంచాయతీలో ఎంపియుపియస్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ సరస్వతి రాందాస్ మాట్లాడుతూ...గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గుగులోత్ స్వరూప,మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్,బానోత్ మహేష్ నాయక్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నిట్ పై నిరసన సెగ.......

# బగ్గుమన్న ప్రజాసంఘాల ఐక్యవేది

### - ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ముందడి ఇస్రాయిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం...




తిరుమలాయపాలెం మే 14

( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్

ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యం లో నీట్ కి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి మెమోరండం సమర్పించారు ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ నీట్ లీకేజీ పై ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. నీట్ ప్రశ్నాపత్రం మెసేజ్ ద్వారా నీట్ ను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను తప్పుపడుతూ కేంద్ర ప్రభుత్వం మోడీ తీసుకున్న ఈ నిర్ణయం మూలంగా దేశవ్యాప్తంగా 28 లక్షల మంది విద్యార్థులు నిరాశ్రయులు అయినారని అందులో తెలంగాణ నుంచి సుమారుగా 70 వేల మంది విద్యార్థులు రోడ్డు న పడ్డారని,ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 98సార్లు ప్రశ్నపత్రాలు లీకేజీ జరిగి విద్యార్థులు రోడ్డున పడ్డారని ఈ 12 సంవత్సరాలలో దళిత పేద విద్యార్థులను రోడ్డున పడేసిందని వాపోయారు.

నీట్ పరీక్ష రద్దవటంతోదేశవ్యాప్తంగా విద్యార్థుల ఆగ్రహ జ్వాలలు పగిలిస్తున్నారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) పరిధిలో జరుగుతున్న విధానాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇటీవల తీసుకున్న నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడింది. ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో కూడా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. సంఘాల నాయకులు మాట్లాడుతూ, నిట్ పరిపాలన వ్యవహార శైలి విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రం సమర్పిస్తూ, రాజ్యాంగబద్ధ హక్కులను కాపాడాలని కోరారు. విద్యా వ్యవస్థలో సమానత్వం, న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది విద్యార్థులు ఈ నిరసనలకు మద్దతుగా రోడ్డెక్కే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఇది కేవలం ఒక సంస్థకు పరిమితమైన సమస్య కాకుండా, విద్యా విధానాలపై దేశవ్యాప్తంగా పెరుగుతున్న అసంతృప్తికి నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఈ నిరసనలు మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమం లో బి.ఎస్.పి పాలేరు నియోజకవర్గ కన్వీనర్ వెన్నెబోయిన రమేష్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ మోహన్ బి.ఎస్.పి మండల నాయకులు కొమ్ము పూలే మండల కాంగ్రెస్ నాయకులు భాజ సత్యనారాయణ పులకాని సంజీవరెడ్డి మందుల వెంకన్న సిపిఎం మండల నాయకులు షేక్ ఇమామ్, లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## రామచంద్రపురంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్.





బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 14.

టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని టీబీ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడాలని బయ్యారం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.విజయ్ కుమార్ తెలిపారు. రామచంద్రపురం గ్రామంలో వైద్య సిబ్బంది టిబి ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ వనిత మంగీలాల్ నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. టీబీ వ్యాధి పూర్తిస్థాయి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ వ్యాధికి సంబంధించి ఉచితంగా ఎక్స్ రే,వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15 రోజుల దాటి దగ్గు రావడం,తేమడా రావడం,ఛాతిలో నొప్పి రావడం,ఆకలి మందగించడం,బరువు తగ్గడం,చెమటలు పట్టడం,గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు టిబి వ్యాధికి సంబంధించి ఉంటాయని అటువంటి వారు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించుకుని చికిత్సలు నిర్వహించుకోవాలని సూచించారు. వైద్య శిబిరంలో మొత్తం 300 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇందులో ఎవరికైనా వ్యాధి నిర్ధారణ కాబడినట్లు గుర్తించబడితే వారికి ఉచితంగా మందులు జరుగుతుందన్నారు. అదేవిధంగా గతంలో వ్యాధి బారిన పడ్డ వారితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. టిబి వ్యాధిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తొట్టి కృష్ణ,ఎచ్ఈఓ కృష్ణ, పల్లె దావకాన డాక్టర్స్ అర్జిత్ నాయక్,అశోక్, పంచాయతీ సెక్రటరీ,సూపర్వైజర్ జయరాం,నోడల్ పర్సన్ రామారావు,ఎక్స్ రే టెక్నీషియన్ విజేందర్,భాగ్య,వనిత,ఆరోగ్య ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆక మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి.





బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 14.

జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత మండల వ్యవసాయ అధికారి కే.రాజుతో కలిసి కొత్తపేట ఆక మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియ, మొక్కజొన్న నిల్వల లిఫ్టింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిల్వ పాయింట్లకు త్వరితగతిన మొక్కజొన్న తరలింపునకు జిల్లా కలెక్టర్ ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు.

ఇందులో భాగంగా కొత్తపేట కొనుగోలు కేంద్రానికి జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత,కంబాలపల్లి డీవీఏహెచ్‌వో, మహబూబాబాద్,బయ్యారం ఆర్డీఓ,ఉప్పలపాడు మండల వ్యవసాయ అధికారి కే.రాజు,రామచంద్రపురం బయ్యారం ఎంపీడీఓ,కస్తూరి నగరం ఎంపీవో, బయ్యారం ప్రత్యేక అధికారిగా నియమించారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులతో కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రస్తుతం కొత్తపేట కేంద్రంలో సుమారు 16,000 బస్తాల మొక్కజొన్న లిఫ్టింగ్‌కు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రైతులకు త్వరితగతిన లిఫ్టింగ్ చేపడతామని ఆమె హామీ ఇచ్చారు.

అదనపు నిల్వ స్థలం అవసరంపై జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సహా ఇతర జిల్లా అధికారులతో ఆమె అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడి అదనపు స్థలం కేటాయించాలని కోరారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వచ్చే 3 నుండి 4 రోజులలో పూర్తిస్థాయిలో లిఫ్టింగ్ నిర్వహిస్తామని రైతులకు భరోసా కల్పించారు.

## కల్లూరు లో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, జన్మదిన వేడుకలు



కల్లూరు మే 14 ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి

కల్లూరు చంద్రుపట్ల రోడ్డులో ఆరోమా కాఫీషాప్ ఎందు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి పుట్టినరోజు సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి, బర్త్డేకేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి కల్లూరు పిడమర్తి రవి పుట్టినరోజు సందర్భంగా వేసవిలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు ఈరోజు కల్లూరు బస్టాండ్ లో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినారు. ఉచిత మజ్జిగ పంపిణీ దాతలు వలసాల మణి కిషన్ మరియు వారి మిత్ర బృందానికి సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరపున, కల్లూరు ప్రజల తరపున ప్రత్యేకమైన అభినందనలు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న పిడమర్తి. రవి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఆనందంగా సంతోషకరంగా జరుపు కోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, ఉబ్బన ప్రభాకర్, వలసల మనీ కిషన్, బానోత్ కృష్ణ రాథోడ్, రహీం ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు, వహీద్, ధారావత్ రవి, రాథోడ్ శ్రీనివాస్, కాఫీ షాప్ యాజమాన్యం సిబ్బంది, మరియు, పెడమర్తి రవి అన్న అభిమానులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి.



బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 14.

వడ దెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం..వెంకట్రాంపురం గ్రామానికి చెందిన ఎర్రమళ్ళ రాము (45) గ్రామంలో అందరిని అక్క, బావ అంటూ పలకరించుకుంటూ కలుపుగోలుగా పలకరిస్తూ జీవనం సాగిస్తుండేవాడు.గత రెండు రోజులుగా వడదెబ్బ తగిలి ఆపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు మహబూబాబాద్ అక్షయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు..రాము పరిస్థితి విషమించి ఆసుపత్రిలో గురువారం సాయంత్రం 5 గంటలకు మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న తల్లి భారతమ్మ,తండ్రి వెంకన్న కుమారుడిని మరణంతో కన్నీరుమున్నిరయ్యారు..ఈ ఘటన తో వెంకట్రాంపురం గ్రామంలో విషాదచ్ఛాయాలు అలుముకున్నాయి.

## భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..





ఖమ్మం మే 14 ప్రజా వేదిక న్యూస్:

భద్రాచలం మంత్రిగా తొలిసారి పదవి చేపట్టి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు..వారితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ స్వామి వారిని

## పలు దేవాలయాలలో
## దొంగతనాలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

కల్లూరు మే 14 ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి




పోలీస్ స్టేషన్: కల్లూరు.
తేదీ: 13.05.2026 నాడు సాయంత్రం సమయంలో డి.హరిత, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, పిఎస్ కల్లూరు కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు కల్లూరు శివారులో మధిర రోడ్డులో సిబ్బందితో వాహనాల తనిఖీ చేయుచుండగా 1) బోలుసు ఏసుబాబు ఏ మానికల ఏసుబాబు తండ్రి:అర్జునరావు ఏ నరసింహ ,23 సంవత్స రాలు, యానాది, కూలి,ఎన్ /ఓ,ఓబులపాలెం గ్రామం మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా. గ్రామం, ఎర్రగుంటపాడు గ్రామం వేంసూర్ మండలం 2) చేవూరి ఆదినారాయణ తండ్రి: నాగేశ్వరరావు, 30 సంవత్సరాలు, యానాది, కూలి, గ్రామం, కోటపాడు గ్రామం చాట్రాయి మండలం, ఎన్టీఆర్ జిల్లా 3) తుమ్మల మురళి తండ్రి: దేవయ్య , 25 సంవత్సరాలు, యానాది, కూలి, గ్రామం ఎర్రగుంటపాడు గ్రామం వేంసూర్ మరియు మరి యొక్క వ్యక్తి రెండు ద్విచక్ర వాహనాలపై వస్తూ కల్లూరు పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నిం చుండగా, పోలీస్ వారు వారిని వెంబడించి పట్టుకొని వారి యొక్క వెలి ముద్రలను (ఎం ఎస్ సి డి ) డివైజ్ యందు చెక్ చేయగా, వారిలో ఇద్దరి వేలి ముద్రలు డేటా బేస్ లో మ్యాచ్ అయినాయి. పోలీస్ డేటా బేస్ ప్రకారం ఇద్దరు గతములో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చారని తెలిసినది. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు రాత్రిపూట మోటార్ సైకిళ్ళ పై తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మండలాల లో తిరుగుతూ దేవాలయాలను రెక్కీ చేసి ఎవరూ లేని సమయంలో వెళ్లి ఆ దేవాలయములోని హుండీలను పగులగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకుపోవడం అలాగే దారి వెంట ఉన్న కిరాణా షాపులను పగలగొట్టి అందులోని సరుకులను మరియు డబ్బులను దొంగలిస్తామని ఒప్పుకు న్నారు. గత ఆరు నెలలుగా వీరు కల్లూరు మండలం చెన్నూరు,చిన్న కోరుకొండి, తల్లాడ మండలం లోని వెంకటగిరి మరియు మధిర మండలం లోని మల్లారం మరియు ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం లోని విస్సనపేట ఆంజనేయస్వామి దేవాలయాలలో హుండీలను పగులగొట్టి అందులోని సొత్తు ను, అలాగే చెన్నూరు లోని ఒక కిరాణా షాపులో దొంగత నం మరియు పెనుబల్లి లోని పోస్ట్ ఆఫీస్ యందు దొంగతనం చేసినారు.వారి వద్ద నుండి దొంగతనం చేయడానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్ళు మరియు గడ్డపారను స్వాధీనం చేసుకోవడం జరిగింది.దొంగలను పట్టుకో వడంలో ప్రతిభ కనబరిచిన డి హరిత ఎస్సై కల్లూరు,హెడ్ కానిస్టేబుల్లు నాగేంద్ర బాబు, సత్యనారాయణ,నరసింహారావు మరియు కల్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఏసిపి అభినందించినారు. . అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్

కల్లూరు

# విశ్వానికి, మనకు ఉన్న బంధం ఇదే... సైన్స్ చెప్పే సత్యాలు!

**విజ్ఞానం కేవలం వాస్తవాలు కాదు, జీవితానికి అర్థాన్నిచ్చే అద్భుతం**
**బిగ్ బ్యాంగ్ నుంచి మానవుడి వరకు అంతా ఒకటే అనుసంధానం**
**భూమిపై ఉన్న జీవమంతా ఒకే డీఎన్ఏ ప్రవాహం నుంచి వచ్చింది**
**విశ్వంలోనే అతిపెద్ద అద్భుతం మానవ చైతన్యం**
**మనం బ్రతికి ఉండటమే ఒక మహాద్భుతం**

విజ్ఞాన శాస్త్రం అంటే కేవలం వాస్తవాలు, సూత్రాలు, సమీకరణాలు మాత్రమేనా? అది జీవితంలోని లోతైన అనుభూతులకు, భావోద్వేగాలకు దూరంగా ఉంటుందా? చాలామంది ఇలాగే భావిస్తారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదంటున్నారు శాస్త్రవేత్త, రచయిత లారెన్స్ రిఫ్కిన్. 'సైంటిఫిక్ అమెరికన్' గెస్ట్ బ్లాగ్‌లో ఆయన రాసిన 'విజ్ఞానం యొక్క 10 అద్భుతాలు' అనే వ్యాసం, మన ఆలోచనా విధానాన్ని మార్చేలా ఉంది. విజ్ఞానం కేవలం ప్రపంచం ఎలా పనిచేస్తుందో చెప్పడమే కాదు, మన ఉనికికి, అనుబంధాలకు, ఆశ్చర్యాలకు ఓ పెద్ద చిత్రాన్ని అందిస్తుందని ఆయన వివరిస్తున్నారు.

రిఫ్కిన్ చెప్పిన 10 అద్భుతాలు ఇవే:

1. సంక్లిష్టతకు అవకాశం: ఈ విశ్వంలో ఉన్న భౌతిక నియమాలు, సహజ ప్రక్రియలు సంక్లిష్టమైన రూపాలు ఏర్పడటానికి అనుమతిస్తాయి. ఈ లక్షణం లేకపోతే నక్షత్రాలు, గ్రహాలు, జీవం, చివరికి మనం కూడా ఉండేవాళ్లం కాదు. ఇది విశ్వం యొక్క ప్రాథమిక అద్భుతం.

2. నక్షత్రాల అనంత సంఖ్య: ఈ విశ్వంలో ఉన్న నక్షత్రాల సంఖ్యను ఊహించడం కూడా కష్టం. మానవజాతి చరిత్రలో ఇప్పటివరకు అందరూ కలిసి పలికిన మాటల కన్నా ఆ సంఖ్య ఎన్నో రెట్లు ఎక్కువని తెలిస్తే ఆశ్చర్యం కలగక మానదు.

3. విశ్వంతో మన అనుసంధానం: మహా విస్ఫోటనం (బిగ్ బ్యాంగ్) నుంచి నక్షత్రాలు, నక్షత్ర ధూళి నుంచి భూమి, భూమి నుంచి ఏకకణ జీవులు, వాటి పరిణామ క్రమం నుంచి చైతన్యం, స్వేచ్ఛ ఉన్న మానవుల ఆవిర్భావం... ఇలా చూస్తే మనం ఈ ప్రపంచానికి బయటి నుంచి వచ్చిన వాళ్లం కాదు. మనం ఈ విశ్వంలోంచే పెరిగి, దానిలో ఒక భాగమయ్యాం.



4. జీవన ప్రవాహం: భూమిపై ఇప్పటివరకు ఉన్న ప్రతి బ్యాక్టీరియా, బొద్దింక, పక్షి, మనిషి, కప్ప... అన్నీ ఒకే నిరంతర డీఎన్ఏ ప్రవాహం నుంచి వచ్చినవే. కొన్ని బిలియన్ సంవత్సరాల క్రితం మొదలైన ఆ జీవధార, ఏ ఆటంకం లేకుండా నేటికీ కొనసాగుతోంది. పరిణామం యొక్క శక్తిని అర్థం చేసుకుంటే అది మనపై లోతైన ప్రభావం చూపుతుంది.

5. మనమంతా ఒక్కటే: మనం అందరం ఒకే నక్షత్ర ధూళితో తయారయ్యాం. ఒకే నక్షత్రం (సూర్యుడు) నుంచి శక్తి పొందుతున్నాం. ఒకే గ్రహంపై జీవిస్తూ, ఒకే జన్యు కోడ్‌ను పంచుకుంటున్నాం. ప్రకృతి నుంచి గానీ, ఒకరి నుంచి ఒకరం గానీ మనం వేరు కాదు. ఈ భావన మనమంతా ఒక్కటే అనే బలమైన పునాదిని ఇస్తుంది. 6. చైతన్యం అనే అద్భుతం: ఉనికితో పాటు అతి పెద్ద విజ్ఞాన అద్భుతం మన చైతన్యం. మనం ప్రకృతిలో ఒక భాగం. సత్యాన్ని తెలుసుకునే, ప్రేమించే, నైతికంగా ఆలోచించే, భవిష్యత్తును ప్రణాళిక చేసుకునే సామర్థ్యం మన సొంతం. ఈ స్థాయిలో స్వీయ-స్పృహ, మనకు తెలిసినంతవరకు, ఈ విశ్వంలో కేవలం మనలోనే ఉంది.

7. ఆధునిక విజ్ఞాన ఆవిష్కరణలు: ఆధునిక సైన్స్ మనకు అందించిన వాస్తవాలు మనసును ఆశ్చర్యపరుస్తాయి. పదార్థం శక్తిగా మారడం, అంతరాళం వంగడం, వేగంగా ప్రయాణిస్తే కాలం నెమ్మదించడం, చిన్న అణు కేంద్రకం నుంచి భారీ శక్తి విడుదల కావడం, గ్రహం మీద తక్షణమే సంభాషించడం వంటివి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

8. ఆరోగ్యం, సౌకర్యం: ఆధునిక వైద్యం వల్ల మన సగటు జీవితకాలం మన ముత్తాతల కాలం కంటే దాదాపు రెట్టింపు అయింది. ఇది విజ్ఞానం మనకు అందించిన అసాధారణమైన బహుమతి.

9. భవిష్యత్తుపై భరోసా: భవిష్యత్తులో విజ్ఞానాన్ని తెలివిగా ఉపయోగిస్తే, అది కేవలం సాంకేతిక ప్రయోజనాలకే కాకుండా, మానవ ఉనికికి మరింత అర్థాన్ని, విలువను ఇవ్వడానికి ఉపయోగపడుతుంది.

10. మనం బ్రతికి ఉండటమే అద్భుతం: నిశితంగా చూస్తే, 'నిర్దిష్టంగా నేను' లేదా 'మీరు' ఈ ప్రపంచంలోకి వచ్చే అవకాశాలు దాదాపు శూన్యం. లెక్కలేనంత అసంభవం. సరళంగా చెప్పాలంటే, మనం బ్రతికి ఉండటమే ఒక లోతైన అద్భుతం, ఓ గొప్ప అదృష్టం. మనం పుట్టిన తర్వాతే మనకంటూ ఓ ఉనికి ఏర్పడుతుంది. విజ్ఞానం మనకు ఇచ్చే అతిపెద్ద సందేశం బహుశా ఇదే.